జనగణమన..



చిన్నారులతో కలిసి బెలూన్స్ ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బలాల



జలమండలి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డీజీఎం అభిలాష్



సైదాబాద్‌లో: వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నేతలు శృతి, సంరెడ్డి సురేందర్‌రెడ్డి



ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో 78వ స్వాతంత్య్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, వివిధ పార్టీల కార్యాలయాలపై మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారు. స్వాతంత్య్రోద్యమంలో అసువులు బాసిన మహనీయులను స్మరించుకుని వారి చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జెండావిష్కరణ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొని జెండాను ఎగురవేశారు. పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించిన దేశభక్తి నృత్యాలు, పాటలు ఆకట్టుకున్నాయి. ఆయా ప్రాంతాలన్నీ జాతీయగీతాలతో మార్మోగాయి.

–ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



ఎన్టీఆర్‌నగర్‌లో: జెండావిష్కరణలో పాల్గొన్న కేఎల్‌ఆర్, దేప భాస్కర్‌రెడ్డి



జాతీయ జెండాను ఎగురవేసిన కార్పొరేటర్ దర్పెల్లి రాజశేఖర్‌రెడ్డి



పద్మానగర్ కాలనీలో: జాతీయ జెండా ఎగురవేస్తున్న కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి



బీఎన్‌రెడ్డినగర్‌లో: జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



జాతీయ జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి



వనస్థలిపురం క్రిస్టియన్ కాలనీలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి



జాతీయ జెండాకు వందనం చేస్తున్న డీజీ డా. సౌమ్య మిశ్రా



మలక్‌పేట మార్కెట్‌లో: జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న అఖిల భారత హమాలీ సంఘం చైర్మన్ వెంకటరమణ



ఫిష్‌మార్కెట్‌లో: జెండా ఎగురవేసిన అరుణరవీందర్‌రెడ్డి, సుభాష్ కాటేకర్



పిరమిడ్ ఆకారంలో విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు



మన్సూరాబాద్ కాకతీయ పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



దివ్యజ్యోతి అనాథాశ్రమ బాలలతో కలిసి వేడుకల్లో పాల్గొన్న నిర్వాహకుడు అనంత్‌రెడ్డి



కుర్మగూడ మైదానంలో: జెండా ఎగురవేస్తున్న మాజీ కార్పొరేటర్ సహదేవ్‌యాదవ్



ర్యాలీ నిర్వహిస్తున్న కర్మన్‌ఘాట్ శ్రీసరస్వతీ ఉన్నత పాఠశాల విద్యార్థులు



సలీంనగర్‌లో: చర్చ్ ఆఫ్ గాడ్ వద్ద..



చిత్రలేవుట్ కాలనీలో: మహాత్మాగాంధీ లా కాలేజీలో జెండా ఆవిష్కరించిన ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్



జైపురి కాలనీలోని భాగ్య ఎన్‌క్లేవ్‌లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు



చంపాపేటలో: జాతీయ జెండాను ఎగురవేస్తున్న నాయకులు



మలక్‌పేటలో: జెండావిష్కరణలో చేకోలేకర్ శ్రీనివాస్



ఆర్‌కేపురం ప్రత్యంగిరా దేవాలయంలో..



జెండా ఎగురవేస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి



నాగోలులో: తెలంగాణ అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో..



జెండా ఆవిష్కరించిన చైర్మన్ ఎం.వీరయ్య



చంపాపేట గాంధీ విగ్రహం చౌరస్తాలో..

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమోటా రూ.19, వంకాయ రూ.35, బెండ రూ.23, పచ్చిమిర్చి రూ.40, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.23, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.23, క్యారెట్ రూ.35, దొండ రూ.28, ఆలుగడ్డ రూ.40, ఉల్లిగడ్డ రూ.44, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.15, సొరకాయ రూ11, పొట్లకాయ రూ.18, అరటికాయ రూ.10, చిక్కుడుకాయ రూ.55, అర్వి రూ.40, మునగ రూ.28, చిలుకడ దుంప రూ.45, బీట్‌రూట్ రూ.28, కీర రూ.23, బీన్స్ రూ.40, క్యాప్సికమ్ రూ.50. ఈ ధరలు శుక్రవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

నాగోలు: కాలనీలోని సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ అన్నారు. రాజీవ్‌గాంధీనగర్ ఫేస్–2 కమ్యూనిటీ హాల్లో నూతన తాగు నీటి కనెక్షన్ ఇప్పించి గురువారం కాలనీ వాసులతో కలిసి నీటి సరఫరా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు స్వామి, దుర్గేశ్, భిక్షపతి, వాజిత్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు సైకిళ్ల అందజేత



వనస్థలిపురం: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ వనస్థలిపురం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు సైకిళ్లు, పెయింటర్స్ అసోసియేషన్‌కు లప్పం మిషన్, ఎలక్ట్రీషియన్స్ అసోసియేషన్‌కు డ్రిల్లింగ్ మిషన్‌లను గురువారం టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, క్లబ్ ఇంటర్నేషనల్ జీఎస్‌టీ లయన్ అశోక్‌కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దూరయ్య, నందకిశోర్, మల్లికార్జునరావు, అచ్యుతరావు, శైలజ పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారానికి పాల్పడిన యువకుడి రిమాండ్

నాగోలు: మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన యువకుడిని రిమాండ్‌కు తరలించిన ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం.. ఎల్‌బీనగర్ ప్రాంతంలో నివాసముండే ఓ బాలిక (13) ఈ నెల 7న వంకమామిడిలో ఉండే అమ్మమ్మ ఇంటికి వెళ్లింది. నల్గొండ జిల్లా తిప్పర్తి రాజాపేటకు చెందిన చిట్యాల చందు అలియాస్ పండు(19) డీజే లైటింగ్ పనులు చేస్తున్నాడు. అక్కడ జరిగిన జాతరలో బాలికతో పరిచయం పెంచుకుని ఆమె వివరాలు తీసుకున్నాడు. నెల 13న నగరానికి వచ్చి బాలికకు ఫోన్‌చేసి తన స్నేహితుడి గదికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఉదయం నుంచి తన కుమార్తె కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు రాత్రి 11 గంటలకు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మరోసటి రోజు చందు బాలికను ఆమె ఇంటి వద్ద వదిలి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు నిలదీయడంతో తనపై అత్యాచారం చేశాడని చెప్పింది. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని గురువారం చందును రిమాండ్‌కు తరలించామన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నాగోలు: భార్యతో గొడవపడిన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. జనగామ జిల్లా, స్టేషన్ ఘన్‌పూర్ మండలం, చిలుపూర్‌కు చెందిన కాళ్లకోళ్ల వెంకటేశ్వర్లు(34)కు అదే ప్రాంతానికి చెందిన జ్యోతితో తొమ్మిదేళ్ల క్రితం వివాహం కాగా నాగోలు బండ్లగూడలోని రాజీవ్ సహభావన టౌన్‌షిప్‌లో నివాసముంటున్నారు. వెంకటేశ్వర్లు నగరంలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. వివాహం సమయంలో జ్యోతి కుటుంబ సభ్యులు ప్లాట్లు ఇస్తానని హామీ ఇచ్చారు. అప్పటి నుంచి ప్లాట్ విషయంతో ఇద్దరు తరుచూ గొడవ పడేవాడు. గతంలో ప్లాటు విషయమై గొడవపడినప్పుడు మద్యం తాగి ఆత్మహత్య చేసుకుంటానని భార్యను బెదిరించేవాడు. వేధింపులు భరించలేక ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. ఇరువురి కుటుంబ పెద్దల సమక్షంలో రాజీ కుదిర్చారు. ఈ నెల 13న వెంకటేశ్వర్లు తల్లి వెంకటరాజమ్మ వీరి ఇంటికి వచ్చింది. 14న ప్లాట్ విషయంలో మళ్లీ గొడవపడి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. భార్య, అతడి తల్లి కలిసి వెంకటేశ్వర్లును ఒప్పించేందుకు ప్రయత్నించారు. అంతలోనే బాల్కనీకి వెళ్లి తలుపులు వేసుకున్నాడు. వాచ్‌మెన్ సహాయంతో కిటికీ గ్రిల్స్ తెరిచి చూడగా చున్నీతో గ్రిల్స్‌కు ఉరివేసుకున్నాడు. వెంటనే కామినేని హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కుమ్మిన వాన .. పారిన వరద



కొత్తపేట నాగోలు రోడ్డుపై పారుతున్న వరద

నాగోలు: నగరంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షంతో ఎల్‌బీనగర్ పరిధిలోని వివిధ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఒక్కసారిగా రోడ్లపై భారీగా వరద పారడంతో రాకపోకలు స్తంభించాయి. ఎల్‌బీనగర్ పరిధిలోని మన్సూరాబాద్, నాగోలు, సాగర్ రింగ్ రోడ్డు, లింగోజిగూడ, చైతన్యపురి పరిధిలోని లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. భారీ వర్షంతో రోడ్లపై నీరు రావడంతో సాగర్‌రింగ్‌రోడ్డు, చింతలకుంట వద్ద, విజయవాడ జాతీయ రహదారిపై వాహన దారులు ఇబ్బందులు పడ్డారు.



బండ్లగూడ శ్రీనివాస్ కాలనీలో..

సమాధుల ధ్వంసంపై పోలీసులకు ఫిర్యాదు



కూల్చిన సమాధులను పరిశీలిస్తున్న రజక సంఘం నాయకులు

నాగోలు: నాగోలు శ్మశాన వాటికలో రజకుల సమాధులను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆ సంఘం నాయకులు నాగోలు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు రజకుల సమాధులను కూల్చివేసినట్లు విషయం తెలుసుకున్న సంఘం నాయకులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సమాధుల కూల్చివేతలో కొంత మంది పెద్దల హస్తం ఉందని సంఘం నాయకులు ఫిర్యాదులో పేర్కొన్నారు..

జెండా దిమ్మె కూల్చివేతపై..

నాగోలు: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా తమ కాలనీలో జాతీయ జెండా ఎగరవేయడానికి పార్కు సమీపంలో ఏర్పాటు చేసిన దిమ్మెను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని మల్లికార్జున హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యాదయ్య, ప్రధాన కార్యదర్శి ధర్మారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం రాత్రి ఓ వ్యక్తి కారులో ఇద్దరిని తీసుకొచ్చి జెండా దిమ్మె కూల్చివేశారని ఆ దృశ్యాలన్నీ సీసీ కెమెరాలలో రికార్డు అయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.

నిత్యావసరాల పంపిణీ



నిత్యావసరాలు అందజేస్తున్న ఇన్‌స్పెక్టర్ నరేష్

మలక్‌పేట: ప్రతీ ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేష్ అన్నారు. సలీంనగర్ షాప్స్ అండ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఇన్‌స్పెక్టర్ పాల్గొని పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. దేశ సమగ్రత కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేస్తూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు సహకరించాలని ఇన్‌స్పెక్టర్ సూచించారు.

అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది

హస్తినాపురం: అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని అగ్రికల్చర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హస్తినాపురం డివిజన్ అగ్రికల్చర్‌కాలనీలో గురువారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యంగా ఉన్న యువతీ,యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు.

సైదాబాద్: యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ కాంతిలాల్ సుభాష్ పాటిల్ అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని గురువారం సైదాబాద్‌లో స్వాభిమాన్ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ వినయ్ కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో యువకులు పెద్దసంఖ్యలో పాల్గొని రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో సహదేవ్‌యాదవ్, వీరేంద్రబాబు యాదవ్, కృష్ణయాదవ్, కోట్ల శ్రీనివాస్, మల్లేష్, వెంకటేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.



శిబిరంలో పాల్గొన్న డీసీపీ సుభాష్ పాటిల్



రక్తదానం చేస్తున్న చంద్రమోహన్‌రెడ్డి

మలక్‌పేట: యువత స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని మూసారంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శాలివాహననగర్‌లో ఉన్న శాలివాహన మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరం, రక్తదాన శిబిరాన్ని కార్పొరేటర్ ప్రారంభించి మాట్లాడారు. రక్తదానంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సతీష్ వర్మ, డైరెక్టర్ ఇందిరా, డాక్టర్లు హరిబాబు, అరవింద్, మల్లేశం, భూలోకరావు, జయప్రకాశ్, లక్ష్మి పాల్గొన్నారు.